# గొడ్డుగేది సివాలు

అప్పలకుమల్లే ఈనకపోయినందుకు పోషణలో యజమాని చూపిన అలసభావం వ్యక్తంచేస్తోంది ఈఆత్మకథ.

రచయిత:

## కాశ్యపి

మా అమ్మకు నేను నాలుగోదాన్ని. మా అమ్మ బాగా మూడు సేర్ల పాలు యిస్తూవుండే. మంచి సాంప్రదాయంలో పుట్టాను మా యజమాని అతి ఆప్యాయంగా పెంచేవాడు. నేను పెద్దదాన్ని కాకండానే ఆ యజమాని స్వర్గానికి వేంచేశాడు.

నాకు ఐదేళ్ళు నిండాయి. అంతవరకు చూడుకోకపోవడంవల్ల నన్ను గొడ్డుగేదిక్రింద కట్టేశారు.

దీనికి మేపడం శుద్ధ దండగఅని చెప్పి బీటులోకి కూడా పోనియ్యకుండా బందుచేశాడు. తాడు తెంపుకుని ఎప్పుడైనా చొరబడతానని కాబోలు పెద్ద భారమైన తుమ్మదుక్క నామెడలో కట్టారు. ఆ దుక్క ఈడ్చుకుంటూ బొల్లిదిబ్బలంట మేస్తూ వుండేదాన్ని. కొంత కాలం గడిచింది.

బొల్లిదిబ్బలంట తిరుగుతూవున్న ఒక్క దున్నపోతూ నావంక చూచేదికాదు.

దమ్ములుచేసే కాలంవచ్చింది. నన్ను ఒక దున్నపోతుకి లంకెవేసి దంపనాగలి మెడకు కట్టారు.

పచ్చగడ్డి పత్తిగింజలు, ఉలవపిండి తెలగపిండి, ఉలవపొట్టు, కందిపొట్టు కమ్మగాతిని తాపీగా నెమరువేస్తూ మాయప్పలా పడుకుందామనుకున్నాను కాని నేను గొడ్రాలనవుతాననుకుని ఎన్నడూ అనుకోలేదు. విధి ఇట్లా నన్ను గొడ్డుగేదిక్రింద చేసి దుక్కిలో చిక్కులు పడమన్నాడు.

ఆడకూతురు కదా అన్న కనికరమన్నా లేకండా ఆ ద్విపాద పశువు-పాలికాపు-తనకాపు నన్ను దుక్కిలోపెట్టమన్నాడని ముల్లుకర్రతో పొడిచి పుండుచేశాడు. మునుపు ఎన్నడూ ఎరగనిపనిలో పెట్టి నన్ను నలుపుతూవుంటే శక్తిలేక వెనుకడుగువేస్తే వెనకాల అరక తన వెన్నుముకకు గుచ్చుకుందన్న కోపంతో పాలికాపు నా వెన్ను చిట్లగొట్టాడు. కర్కోటకుడు.

ఆ ద్విపాదపశువుకి అక్కాసెల్లెండ్రు లేరూ? వారిలోమాత్రం గొడ్రాండ్రు లేరు మానవుల్లో వున్న గొడ్రాండ్రను ఇట్లా చిత్రవధలు చేస్తున్నారా. ఎందుకు చేస్తారు. వారి అడుగులకు మడుగులొగ్గుతారు. మహర్షులుకూడా ఆ మగనాలకి పాదాక్రాంతులవుతారు. వారికి సభలలోను విందులలోను అగ్రతాంబూల మిస్తారు.

మా అప్పలవలె పదికాన్పులు కలిగిన మహా యిల్లాండ్రను 'పెద్ద గేది' అని యీసడించుకుంటూరు.

పిల్లలు ఏ సభలలోనైనా నాటకాలోనై సినిమాలలోనైనా ఏడిస్తే ఎందుకురా గేద్దూడలా అల్లా అరుస్తావని చీదరించుకుంటూరు. తమలోవున్న వంధ్యత్వాన్ని అంతగా ఆదరించి ఆ నరపశువులు నా వంధ్యత్వాన్ని యింత హేయంగా చూడటంలోనే వారి పశుత్వం గోచరిస్తోంది.

పోనీ గొడ్రాలివెంట యువజనం ఎగబ్రాకేటట్టు నా వెనుక ఒక దున్నపోతైనా రాదుకదా! అందుకనే యింటగెలిచి రచ్చ గెలవమన్నారు. పది యీతలు యీనమా అమ్మమకోసం కుమ్ములాడతాయి కాని ఆ దున్నపోతులు నన్ను

ఒక్కసారయినా మూచూడవదేం పాపమో! పది దున్నపోతులు నా వెంటబడితే నేనుమాత్రం సంతానవతిని కాకపోయానా ?

ఇట్లా అనుకుంటూవుండగానే పొద్దు కుంకింది.

సాయంకాలం ఆరుగంటలవరకు దమ్ములో పెట్టి చాదకొట్టేసి అరక విప్పేసాడు ఆయములాడు.

ఆరాత్రి పశువులదొడ్డి దగ్గరకు వెళ్ళేసరికి మా అప్ప కుడితి తాగుతోంది. పత్తిగింజలు దేవుకు తింటోంది నాతో దుక్కిదున్నినపోతులకు ఎడ్లకు జంగిడీలలో ఉలవ గుగ్గిళ్ళు తెచ్చిపెట్టాడు. నేను చపలత్వంచేత గోలెవెంపు సాగాను. మా అప్ప కొంచం బుసకొట్టింది కాని పిల్లలతల్లి కనుక కొంచం జాలిపడి వూరుకుంది.

ఒక గుక్కెడుచిట్టు తీసుకున్నాను గోలాంలోది ఏ మూలనుంచి వచ్చాడో ముట్టి బద్దలయ్యేటట్టు బడితె కర్రతో నామూతి బద్దల కొట్టాడుపాలేరు.

భగవంతుడా ! ఎందుకునన్నీ పశుజన్మ ఎత్తించావు. ఎత్తించావుపో ఈ వంధ్యత్వం ఎందుకు తెచ్చిపెట్టావు అని విలపించాను. అభగవంతుడు అందరికీ పలుకుతాడా.

అన్ని కట్రాటలవద్దా పచ్చగడ్డీ పడేసాడు. నా కట్రాటవద్ద ముక్కిపోయిన వట్టిగడ్డి పడేసాడు. ఇంత వలపక్షం ఎందుకు పెట్టావు తండ్రీ.

వచ్చే జన్మనికై మానవుల్లో గొడ్రాలిగా పుట్టించుగాని పశువుల్లో గొడ్రాలితనం పగవాళ్ళకయినావద్దు తండ్రీ అని పరిపరి విధాల ప్రార్థించాను! దయరాలేదు.

వెన్నుమీద దెబ్బలు మంట్టలెత్తుతున్నాయి. కటికివాడే నాకని కరిస్తాడు కాని యీకాపుకి కనికరం లేదే బ్రతికివుండి నేను అనుభవింప గలిగిందేముంది తండ్రీ అని విలపించాను కడుపుమంటచే పచ్చగడ్డికై ప్రాకులాడాను ముందుకు పడిపోయాను. మెడకుకట్టిన కన్నితాడు బిగుసుకుపోయింది. నా ఆత్మశాంతి ప్రదేశంచేరింది. కాళ్లు బిర్రబిసుకుపోయాయి.

మరునాడు తెల్లవారు ఝామునే మా కింకరుడు కాడిచేత పట్టుకొని చీకట్లో బిర్రబిగుసుకొనివున్న నా దేహాన్ని బాగా శుద్ధిచేశాడు. దండంవచ్చి నా డొక్కలో తగిలింది. డప్పులా వాగింది. ప్రకృతిఅంతా లేచింది. కాకులు కావుకావు మన్నాయి యజమాని భార్య వృద్ధురాలు నా అవస్థకి వగచింది. ఆ పాలికాపుకి కడుపునిండింది.

---

౩౨౦-వ పేజీ తరువాయి.]

పెర్షియన్ బాలికలకు పుట్టగానే పెళ్ళిబేరాలు జరుగుతాయి. అందుకనే దగ్గర సంబంధాలు ఎక్కువగావుంటా అదేశీయులలో. పుట్టగానే అడపిల్లకు జరీగుడ్డ ఒక వుగరం ఒక జోళ్ళజత, పట్టుశాలువా పంపిస్తారు. అసంబంధం పిల్లతల్లికి యిష్టమైతే అ జరీగుడ్డ అ ఉంగరం తీసుకుంటుంది.

లేకపోతే తిరగొట్టేస్తుంది. అట్లా చిన్నప్పుడు పసుపూకుంకుమలు పుచ్చుకోకపోతే పెద్దదైన వెనుక పెళ్ళికొడుగ్గారింటికి విందుకు పిలచి ఆమెకు తెలియకండా మగపిల్లవానిని దూరంలోనుంచి చూపిస్తారు. ఇరువురికి యిష్టమైతే ముల్లావచ్చి ఆ వివాహాన్ని రిజిస్టరు చేస్తాడు.

బహుభార్యాత్వం అమోదించినా యిప్పుడు అది అంతవిరివిగా లేదు.

ఇరాన్‌లో రత్నకంబళములు శాలువలు పరిశ్రమ విరివిగానున్నిది. అవి ఎక్కువగా స్త్రీలే చేస్తూవుంటారు.



**M. C. Appasawmy Chetty & Co.,**
TRI-COLOUR HALF-TONE
AND LINE BLOCK MAKERS
14, Jones St., Mannady, Madras.
Phone: 3202.